క్లుప్తంగా

నేడు మంత్రి జోగి రమేష్ పర్యటన

బంటుమిల్లి: రాష్ట్ర గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ మంగళవారం బంటుమిల్లి మండలంలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుజ్ఞానం మహేష్ తెలిపారు. ఇందులో భాగంగా నాగేశ్వరరావుపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం రామవరపుమోడి గ్రామానికి మంజూరై త్రీఫేజ్ విద్యుత్ సరఫరా కార్యక్రమానికి భూమిపూజ చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని మహేష్ కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మోపిదేవి: మండల కేంద్రం మోపిదేవి దళితవాడలో రెండు సీసీ రోడ్లకు గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మేరీరాణి మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు 11వ నంబర్ కాలువకు ఓ వైపు 230 మీటర్లు, మరోవైపు 100 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.14.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ రావి రాంప్రసాద్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కేసగాని రాంబాబు, బి.వెంకటరమణ, నందిగం అభిషేకరావు, బడే రామకృష్ణారావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

పెడన: పట్టణంలో పారిశుద్ధ్యం మరింత మెరుగుపడేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు సీనియర్ కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి భర్త కటకం ప్రసాద్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి చేరిన డస్ట్‌బిన్లు, దొంతలు, పారలను సోమవారం ఆయన పరిశీలించారు. కౌన్సిలర్ బాబూలాల్, జేసీఎస్ ఇన్‌చార్జి మతీన్‌ఖాన్, పార్టీ నాయకులు అనిల్, నాగకుమార్, నూరుద్దీన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నాగాయలంక: ఆర్థిక ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిత్రుడి చిట్టా శోభన్‌బాబు కుటుంబానికి మై క్లాస్‌మేట్స్ వాట్సాప్ గ్రూప్ స్నేహితుల బృందం రూ.16వేలను ఆర్థికసాయంగా సోమవారం అందజేశారు. శోభన్ భార్య క్యాన్సర్‌తో ఇటీవల మృతిచెందడంతో కుంగిపోయిన ఆయన ఆరోగ్యం కూడా దెబ్బతిని ఇబ్బందులుపడుతున్నారు. నాగాయలంక కృష్ణానది ఒడ్డున ఉన్న సత్రంలో శోభన్‌ను మిత్రబృందంలోని ఎంపీటీసీ సభ్యుడు లంకె శ్రీనివాసరావు, చేబ్రోలు రామకృష్ణ, టి.రమేష్, కొల్లూరు పాపారావు కలసి రూ.16వేలను అందజేశారు.

అనస్తీషియాది కీలకపాత్ర



మచిలీపట్నంటౌన్:శస్త్రచికిత్సలో అనస్తీషియా కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ అనస్తీషియా దినోత్సవాన్ని ఆసుపత్రిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనస్తీషియా హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ బి.ఆశాలత, డెప్యూటీ సూపరింటెండెంట్ కె.చంద్రశేఖర్, ఆర్‌ఎంవో నిరంజన్, అనస్తీషియా విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

నాగాయలంక: ఏపీ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధ్వర్యంలో స్థానిక డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎం కడవకొల్లు యేసుదాస్ మాట్లాడుతూ 18ఏళ్లలోపు ఆడపిల్లలకు వివాహం చేయరాదని సూచించారు. మండల సమాఖ్య ప్రెసిడెంట్ మరియమ్మ, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, వీఏవోలు పాల్గొన్నారు.

కోడూరులో..

కోడూరు: బాల్య వివాహ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతిఒకరూ కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరీ కోరారు. వెలుగు కార్యాలయంలో బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమారి, ఏపీఎం శ్రీనివాసరావు, బి.రామాదేవి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బంటుమిల్లిలో..

బంటుమిల్లి:బాల్య వివాహాలను గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులు అడ్డుకోవాలని ఏపీఎం డి. శ్రీను సూచించారు. సమాఖ్య కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. సీసీలు పాల్గొన్నారు.

చల్లపల్లిలో..

చల్లపల్లి: బాల్యవివాహాలు అనర్థదాయకమని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి సూచించారు. స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో నిరుపేద ఎస్టీలకు అవగాహన కల్పించారు. డిప్యూటీ సీఈవో గంజి శ్రీనివాసరావు 25 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలు బహూకరించారు. పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, తిరువీధుల రాజశేఖర్, అడ్డాడ ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


హంసవాహినిగా దర్శనమిచ్చిన కోడూరు గంగాభవానీ అమ్మవారు


చల్లపల్లిలో గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


కృత్తివెన్ను శివాలయంలో అన్నపూర్ణాదేవిగా అమ్మవారు


మచిలీపట్నంలో బాలత్రిపురసుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు


కొక్కిలిగడ్డలో ప్రత్యేకాలంకరణలో భ్రమరాంబ అమ్మవారు


మచిలీపట్నంలో కూచిపూడి నాట్యం చేస్తున్న చందిక మేఘనశ్రీలక్ష్మి

పెడన: దేవీశరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.పట్టణంలో వేంచేసియున్న గ్రామ దేవత పైడమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని శ్రీగాయత్రీదేవిగా అలంకరించగా, కోడూరి శ్రీనివాసరావు, కోమలి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని శ్రీగాయత్రీదేవిగా అలంకరించారు. గాయత్రీదేవి హోమం, సామూహిక కుంకుమార్చనలు, నైవేద్య నీరాజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లలితాపారాయణం, సౌందర్యలహరి పఠనం గావించారు. తెల్లచామంతులతో అమ్మవారికి విశేష పూజలు చేశారు.

మోపిదేవి మండలంలో..

కొక్కిలిగడ్డ(మోపిదేవి): శ్రీదేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెదకళ్లేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా, పార్వతి సమేత నాగేశ్వరస్వామివారి దేవస్థానంలో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని గాయిత్రీదేవిగా అలంకరించారు. కొక్కిలిగడ్డలో వేంచేసియున్న శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో అమ్మవారిని గాయిత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

నాగాయలంక మండలంలో..

నాగాయలంక: స్థానిక కృష్ణాతీరం శ్రీరామపాదక్షేత్రం సముదాయంలోని శ్రీకనకదుర్గమ్మ దేవస్థానంలో అమ్మవారు సోమవారం గాయత్రీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రం చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, అర్చకుడు ముదునూరి శ్రీనివాసశాస్త్రి బ్రహ్మత్వంలో సజ్జా గోపాలకృష్ణ(జి.కె), శివపార్వతి దంపతులు అలంకార దాతలుగా వ్యవహరించగా యువ దంపతులు గిరీష్‌కుమార్, జీవనవీణ ఉత్సవ పీఠం వద్ద పీటలపై కూర్చుని అమ్మవారికి విశేషపూజ, అభిషేకాలు, హోమం జరిపారు. ఉప్పల లీలాకృష్ణప్రసాద్, బోయపాటి రాము పర్యవేక్షించారు. గ్రామంలోని శ్రీపార్వతీ సమేత కన్యకా పరమేశ్వరీ సమన్విత శ్రీనగరేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవాసవీ కన్యాకాంబ ను మహాచండీ దేవిగా, శ్రీపార్వతీదేవిని గాయత్రిదేవిగా అలంకరించారు. ఆలయ చైర్మన్ చిట్టా సాంబశివరావు పర్యవేక్షణలో అర్చకులు కొల్లిపర సుబ్బారావు బ్రహ్మత్వంలో శ్రీచక్ర కలశ పీఠం వద్ద వాసుదేవరావు, శైలజ దంపతులు ఉత్సవ నిత్య పూజలు జరిపారు. మండలంలోని గణపేశ్వరం చారిత్రిక దుర్గమ్మ ఆలయంలో నిలువెత్తు అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ధర్మకర్త మండల రాంబాబు ఆధ్వర్యంలో అర్చకులు పోతుకూచి సత్యనారాయణ, నాగ వెంకట సాయి శర్మ పూజలు జరిపారు. భావదేవరపల్లిలో శ్రీఅన్నపూర్ణదేవి సమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, గ్రామదేవత అంకాలదేవర ఆలయంలో అమ్మవార్లను గాయత్రీదేవిగా అలంకరించారు. ఆలయ కమిటి చైర్మన్ ముమ్మారెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), ధర్మకర్త పూషడపు నిరంజనరావు, కుంట కావ్య, అర్చకుడు శ్రీహరి పాల్గొన్నారు.

కోడూరు మండలంలో..

కోడూరు:దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన సోమవారం అమ్మవార్లు బహురూపాల్లో దర్శనమిచ్చారు. కోడూరు గంగాభవానీ అమ్మవారు హంసవాహినిగా భక్తులకు దర్శనమిచ్చారు. సంతమార్కెట్ సమీపంలోని కనకదుర్గమ్మ అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. విశ్వనాథపల్లిలోని అద్దంకి నాంచారమ్మ, కోడూరులోని పార్వతి, దానాశక్తి, మాచవరంలోని తుంగపల్లెమ్మ, లింగారెడ్డిపాలెంలోని బాలాత్రిపుర సుందరీ, ఉల్లిపాలెంలోని రాజ్యలక్ష్మి, మందపాకలలోని నాంచారమ్మ అమ్మవార్లు కూడా ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చారు. నరసింహపురంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరించారు. అమ్మవార్లకు పూజలు చేశారు.

కృత్తివెన్ను మండలంలో..

కృత్తివెన్ను: శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు కాశీఅన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కృత్తివెన్ను శివాలయం వద్ద అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించగా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

మచిలీపట్నంలో..

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నియోజకవర్గంలోని ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. బుట్టాయిపేటలోని దత్తాశ్రమంలో అమ్మవారిని సోమవారం బాలత్రిపురసుందరి దేవిగా అలంకరించి పూజలు చేశారు. సీహెచ్ మేఘన చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. ఆజాద్‌రోడ్డులోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీపార్వతిదేవి అమ్మవారిని గాయత్రిదేవిగా, కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవిగా అలంకిరించారు. గీతామందిరంలో గాయత్రిదేవిగా, లలితా అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. స్థానిక రాబర్ట్‌సన్‌పేటలో శ్రీపర్వతవర్ధిని, రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు, కుంకుమార్చనలు చేశారు. భాస్కరపురంలోని త్రిశక్తిపీఠం, రాజుపేటలోని ముత్యంగుడి, ఈడేపల్లి శక్తిగుడి, ప్రధాన రహదారిలోని దుర్గాదేవి ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేక అలంకారాలతో పూజించారు.

చల్లపల్లి మండలంలో..

చల్లపల్లి: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు శ్రీగాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు పర్యవేక్షించారు.నడకుదురులోని ప్రాచీన బాల పార్వతీ సమేత శ్రీపృధ్వీశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవి నివేదనలు నిర్వహించారు. వేద పండితులు కంఠంరాజు సాయిబాబు శివాచార్య పూజలు నిర్వహించారు.


పెడనలో గాయత్రీహోమం చేస్తున్న భక్తులు


పెదతుమ్మిడి శివాలయంలో అమ్మవారు


శ్రీగాయత్రీదేవి అలంకరణలో పైడమ్మ అమ్మవారు

భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలు

బంటుమిల్లి: మండలంలోని శివాలయాలు, వైష్ణవాలయాల్లో సోమవారం అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పెదతుమ్మిడి గంగాపార్వతి సమేత అగస్త్యేశ్వరస్వామి, బంటుమిల్లి శ్రీకనకదుర్గ ఆలయంలో అమ్మవారిని శ్రీబాలత్రిపురసుందరీదేవీగా, పాశ్చాపురంలోని శ్రీ సువర్చలాంజనేయస్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీగాయత్రి దేవిగా, బంటుమిల్లి శ్రీపద్మావతి, గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీధైర్యలక్ష్మీదేవిగా, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ ధాన్యలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులచే సామూహిక కుంకుమపూజలు చేశారు. మల్లంపూడి, ముంజులూరు, పెదతుమ్మిడి, చోరంపూడి గ్రామాల్లోని మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి కుంకుమపూజలు చేశారు.

జగన్ పాలనలో అందరికీ మేలు

మంత్రి జోగి రమేష్


శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి జోగి రమేష్


ఓటీఎస్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరికీ మేలు జరిగిందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం కోకనారాయణపాలెం సచివాలయం పరిధిలోని కోకనారాయణపాలెం, వీర్నాలతోట, నారికేడాలపాలెం, అనంతాయిపేట గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పథకాల అమలులో జగనన్న ప్రభుత్వానికి ఎలాంటి కుల, మత, వర్గ, పార్టీలంటూ తారతమ్యాలు లేవన్నారు. అర్హతే ప్రమాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. జగనన్న బటన్ నొక్కగానే నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతోందన్నారు. గత పాలనకు, జగనన్న పాలనలో మార్పును గమనించాలని ప్రజలను కోరారు.

హెల్త్ క్లినిక్‌ను ప్రారంభం..

కోకనారాయణపాలెంలోరూ.20.80లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. జగనన్న శాస్వత భూ హక్కు, భూరక్ష పథకంలో భాగంగా రీ సర్వే ప్రక్రియ పూర్తయిన కోకనారాయణపాలెంలో రైతులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలకు పరిష్కారం లభించిందని మంత్రి వివరించారు. ఎంపిపి సంగా మధుసూధనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, సర్పంచులు అంజలికుమారి, జంపన రమాదేవి తహశీల్దారు బి.విజయప్రసాద్, ఎంపిడిఓ డి.సుబ్బారావు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యం

వక్కలగడ్డ(చల్లపల్లి): రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే పేదల ఆర్థిక, ఆరోగ్య అభివృద్ధి సాధ్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపీయూపీ స్కూలులో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు నిత్యం ఆర్థిక సంపన్నుల గురించి ఆలోచిస్తే, జగన్‌మోహన్ రెడ్డి నిత్యం పేదల గురించి ఆలోచిస్తారని తెలిపారు. అందుకే పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని వివరించారు. జగనన్నకు అందరూ అండగా ఉండాలని కోరారు. అనంతరం జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం కింద వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కార్యక్రమం ద్వారా మంజూరైన పట్టాలను లబ్ధిదారులకు అందచేశారు. ఎంపీడీవో చేకుచిన రాట్నాలు, డీటీ సీహెచ్‌ఎన్ ఎస్ఎస్ఎస్ కుమార్, సర్పంచ్ వల్లూరు ఉమా, పీఏసీఎస్ చైర్మన్ హనుమానుల సురేంద్రనాథ్‌బెనర్జీ, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యన్నారాయణ (నానీ), జేసీఎస్ కన్వీనర్ యడ్ల జగదీష్, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్, ఈవో పిట్టి రాంబాబు పాల్గొన్నారు.

కాలనీలు అభివృద్ధి చేస్తాం : పేర్ని కిట్టు


డివిజన్‌వాసులతో మాట్లాడుతున్న పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు కాలనీలను అభివృద్ధి చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. నగరంలోని 27వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలసి సోమవారం ఆయన నిర్వహించారు. డివిజన్‌లోని జవ్వారుపేట, పత్తుల్లాబాద్, పచ్చమేడ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్లు, రోడ్ల అభివృద్ధి చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కిట్టును కోరారు. గడపగడపకు మనప్రభుత్వం పథకం కింద మంజూరయ్యే రూ. 20లక్షలతో ఈ పనులు చేపడతామని పేర్ని కిట్టు వారికి హామీ ఇచ్చారు. డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శక్తిపటాల ఊరేగింపు


పాతరామన్నపేట చిన్నారుల శక్తిపటం ఊరేగింపు

మచిలీపట్నంటౌన్: దసరా వచ్చిందంటే మచిలీపట్నంలో శక్తిపటాల హడావుడి ప్రారంభమవుతుంది. దేశంలో కలకత్తా తరువాత మచిలీపట్నంలోనే శక్తిపటాల ఊరేగింపులు జరుగుతున్నాయి. నగరంలోని శక్తిగుడి ఏర్పాటైన అనంతరం కలకత్తాకు చెందిన బొందిలి కుటుంబసభ్యుల ద్వారా ఈసంప్రదాయం ఇక్కడ అమలులోకి వచ్చింది. కనకదుర్గమ్మను కొలిచే భక్తులు నగరంలోని పలు ప్రాంతాల్లో శక్తిపటాలను తయారుచేసి ఆయా ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు ఊరేగిస్తారు. మొక్కులు ఉన్న భక్తుల ఇళ్లకు శక్తిపటాలు వెళ్లగా, ఆ ఇంటి యజమానులు పటానికి పూజలు చేస్తుంటారు. పటాలను భుజాన ఎత్తుకుని మోసే భక్తుల నుంచి రేయింబవళ్లు డప్పులు కొట్టే కళాకారుల పాత్ర ఈ ఊరేగింపులో కీలకంగా ఉంటుంది. ఎంతో నిష్ఠతో శక్తిపటాల నిర్వహణ సాగుతుంది. భక్తిశ్రద్ధలతో శక్తిపటాల ఊరేగింపు సాగుతుండగా, శక్తిపటాలను తిలకించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతారు.

పేదలందరికీ కార్పొరేట్ వైద్యం


మెడికల్ కిట్ పంపిణీ చేస్తున్న రాజీవ్, ఆర్.వాణి

పెడన: రాష్ట్రంలోని పేదలందరికీ కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ పేర్కొన్నారు. పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొంకేపూడిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ రాజులపాటి వాణితో కలిసి రాజీవ్ ప్రారంభించారు. సర్పంచ్ దావు భైరవలింగం,అచ్చుతరావు, వెంకటరామానాయుడు, పామర్తి సాంబశివరావు, ఎండీ ఖాజా, వజ్జి విజయకుమారి, దావు శ్రీనివాసరావు పాల్గొన్నారు. వైద్య నిపుణులు సోదేష్‌బాబు, అఖిలాండేశ్వరి, ప్రదీప్‌కుమార్, మీనాదేవి పాల్గొని 477మందికి వైద్య పరీక్షలు చేశారు.

మల్లంపూడిలో...

బంటుమిల్లి: మల్లంపూడిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష(జేఏఎస్) ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 638 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ వి.చినబాబు, మంత్రి తనయుడు జోగి రాజీవ్, వైద్యులు అనురుధ్, అచ్చుత్, ప్రవీణ్, పవన్‌కుమార్, సౌందర్య, సువర్ణల, జయశ్రీ, మల్లంపూడి, నాగన్నచెరువు సర్పంచ్‌లు టి.శ్రీనివాసరావు, టి.అరుణ, ఎంపీటీసీ కె. కనకదుర్గ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఎస్. మహేష్, తహశీల్దార్ ఎంవి సత్యనారాయణ, ఎంపీడీవో జె. స్వర్ణభారతి పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో..

నాగాయలంక: సంగమేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన 500మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ తారకేశ్వరరావు, వైద్యులు శ్యామ్‌ప్రసాద్, రాజేశ్వరరావు, ఇంద్రకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పడతడికలో ..

కృత్తివెన్ను:మండలంలోని పడతడికలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వైదాని వెంకట్రాజు, సర్పంచ్ మందపాటి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ అన్నారు. నగరంలోని 38వ డివిజన్ సచివాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కార్డు లబ్ధిదారులకు నూతన కార్డులను పంపిణీ చేశారు. జేసీ మాట్లాడుతూ అనారోగ్యం పాలైన రోగులు ఆరోగ్యశ్రీకార్డు ద్వారా మెరుగైన వైద్యం పొందవచ్చునని సూచించారు. డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ శ్రీకాకోళపు నరసింహగుప్తా, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాకోళపు రేణుకారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు

మచిలీపట్నంటౌన్: నగరంలో నూతనంగా నియమింపబడిన వలంటీర్లకు మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ సోమవారం తన చాంబర్‌లో నియామకపత్రాలను అందజేశారు. నూతనంగా 10 మంది వలంటీర్లు ఎంపికకాగా, వీరంతా ఆయా డివిజన్లలోని క్లస్టర్లలో విధులు నిర్వహించనున్నారని మేయర్ తెలిపారు. కార్పొరేటర్ మిరియాల బసవపూర్ణమ్మ, కోఆప్షన్ సభ్యురాలు మట్టా తులసి, లర్ కొలుసు హరిబాబు, బందెల థామస్‌నోబుల్, చింతా మౌనిక పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీ పనుల పరిశీలన

మచిలీపట్నంటౌన్: నగరంలోని 31వ డివిజన్ శారదానగర్‌లో జరుగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్(యూపీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ సోమవారం పరిశీలించారు. ఆయా పనులు సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

వేలం ద్వారా రూ.3.51లక్షల ఆదాయం

పెడన: తక్కుసామాను వేలం ద్వారా పెడన మున్సిపాలిటీకి రూ.3.51లక్షల ఆదాయం వచ్చినట్లు కమిషనర్ బి.మహేంద్ర తెలిపారు. కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘానికి చెందిన వినియోగంలోలేని నాలుగు ఆటోలు, నాలుగు ట్రాక్టరు ఇంజిన్లు, ఒక ట్రాక్టరు ట్రక్కును సోమవారం వేలం వేశారు. ప్రభుత్వ ధర రూ.81500 నిర్ణయించగా పెడనకు చెందిన ఎండీ ఇలియాస్ రూ.3.51లక్షలకు పాడుకున్నట్లు కమిషనర్ వివరించారు. వేలంను మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు, ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు నిర్వహించగా సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, మెట్ల గోపి, బాబూలాల్ పర్యవేక్షించారు.

పబ్లిక్ నోటీసు

[illegible]

మట్టి కలశాలతో ర్యాలీ

బంటుమిల్లి:మేరీ మట్టి-మేరీ దేశ్ కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల నుంచి సేకరించిన మట్టితో స్థానిక మండల పరిషత్‌కార్యాయలంలో సోమ వారం కలశం ఏర్పాటు చేశారు. బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాలకు చెందిన కలశాలకు ఘనంగా ర్యాలీ నిర్వహించి ప్రోగ్రాం జిల్లా యూత్ ఆఫీసర్ సుంకర రాముకు అప్పగించారు. కార్యక్రమంలో అధికారులు వినోద్, శర్మ, తహశీల్దార్ ఎంవి సత్యన్నారాయణ, ఎంపీడీవో జె. స్వర్ణభారతి, అధికారులు పాల్గొన్నారు.

కార్నియాలు సేకరణ

నాగాయలంక: మండలంలోని చినకమ్మవారిపాలెంలో ఉప్పల నాగేశ్వరరావు (80)అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా, ఆయన నేత్రాలను విజయవాడ తాడిగడపలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. నాగేశ్వరరావు కుమారులు ఉప్పల శ్రీనివాసరావు, రాజబాబు తమతండ్రి నేత్రాలు దానం చేసి మరో ఇద్దరికి చూపు ఇవ్వాలనే సంకల్పంతో స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకొచ్చారు. ఈమేరకు స్థానిక సుదర్శి మానవతా సేవాసంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కె.వెంకట నారాయణకు సమాచారం అందించగా వీరి సహకారంతో ఆసుపత్రి కంటి వైద్య నిపుణుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్ బృందం మృతుడి నేత్రాల నుంచి కార్నియాలను సేకరించారు.